‘పేట’లో పార్కింగ్ పాట్లు!

- సూర్యాపేటలో పార్కింగ్ ప్రదేశాలు లేక పట్టణవాసులకు ఇబ్బందులు
- రోడ్లపైనే ఇష్టారీతిన వాహనాలను నిలుపుతున్న జనం

సూర్యాపేటక్రైం: పట్టణాభివృద్ధిలో భాగంగా సూర్యాపేటలో రహదారుల విస్తరణ చేపట్టారు. కానీ వాహనాల రద్దీ అధికం కావడంతో పార్కింగ్ ప్రదేశాలు లేక పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సెల్లార్లను వాహనాల పార్కింగ్‌కు కాకుండా భవనాల యజమానులు తమ సొంత పనులకు, గోడౌన్స్‌గా వినియోగించుకుంటుండడంతో వాణిజ్య, వ్యాపార అవసరాలకు వచ్చిన వాహనదారులకు తమ వాహనాలు నిలిపేందుకు స్థలం కరువైంది. విధిలేని పరిస్థితుల్లో రోడ్ల పక్కనే పార్కింగ్ చేయాల్సి వస్తోంది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం నెలకొంటుంది. దీనికితోడు కొందరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారు. పండుగ రోజుల్లో వాహనాలు నిలిపేందుకు స్థలం లేక రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సి వస్తోంది. రహదారుల వెంట నిలిపిన వాహనాలను ట్రాఫిక్ పోలీసులు ఫొటోలు తీసి జరిమానా విధిస్తున్నారు. పార్కింగ్ స్థలాలు ఏర్పాటు దిశగా మున్సిపల్, పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

రద్దీగా ఉండే ప్రదేశాలు ఇవే..

సూర్యాపేట పట్టణంలోని పూల సెంటర్, పీఎస్సార్ సెంటర్, ఎంజీ రోడ్డు, కొత్త బస్టాండ్, కూరగాయల మార్కెట్ రోడ్డు, పాత బస్టాండ్‌లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. ఉదయం కూలీ పనుల కోసం వచ్చే వారితో వాణిజ్య భవన్ సెంటర్ కూడలి రద్దీగా మారుతుంది. పాత బస్టాండ్ ప్రాంతంలో బ్యాంకులు, మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఉండడంతో వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. దీంతో వాహనదారులు తమ వాహనాలను ఎక్కువగా రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు.

రోజూ యాతనే..

సూర్యాపేట పట్టణ పరిధిలోని బొడ్రాయి బజార్ నుంచి పూలసెంటర్ మీదుగా కొత్త బస్టాండ్‌కు వెళ్లడానికి శంకర్ విలాస్ సెంటర్ మీ దుగా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలోని నిర్మల్ చర్చి వద్ద కల్వర్టు పనులు వల్ల వాహనదారులకు కష్టాలు ఇంకా ఎక్కువయ్యాయి. వాహనదారులు శంకర్ విలాస్ సెంటర్ మీదుగా వెళ్తుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది.



సూర్యాపేటలో రోడ్డుపై నిలిపిన వాహనాలు

పార్కింగ్ సెల్లార్లు ఏర్పాటు చేసుకోవాలి



వాణిజ్య, వ్యాపార దుకాణాల వద్ద వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వాహనాల పార్కింగ్ కోసం సెల్లార్లు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత దుకాణ యజమానులకు ఆదేశాలు జారీ చేశాం. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే జిల్లా కేంద్రంలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రధాన కూడళ్ల వద్ద సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం.

– రాజశేఖర్, సీఐ, సూర్యాపేట

29న మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి రాక

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం, అర్వపల్లిలకు ఈ నెల 29న ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్ రానున్నారని జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్ శనివారం తెలిపారు. జాజిరెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపంను ప్రారంభించి, సబ్ మార్కెట్ యార్డు ఎదుట నిర్మించిన విద్యాసాగర్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేయనున్నారని చెప్పారు.

తుంగతుర్తి : ఈ నెల 29న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లు వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తుంగతుర్తిలో 100 పడకల ఆస్పత్రి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే మెయిన్‌రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

కవిత పోరాటం ఫలితంగానే బిల్లు ఆమోదం

భానుపురి : భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాటం ఫలితంగానే మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందిందని భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు రంగినేని ఉపేందర్‌రావు అన్నారు. శనివారం స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్‌లో ఎమ్మెల్సీ కవిత, సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం కోకన్వీనర్ బి.రంజిత్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు నీలా ఉమా, నాయకులు అన్వర్, శారద, సోమ ఉపేందర్, హనుమంత రావు, గజ్జల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో పాలాభిషేకం చేస్తున్న జాగృతి నాయకులు, మహిళలు

క్లుప్తంగా

ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

తిరుమలగిరి : పార్లమెంట్ ఉభయ సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసినందుకు ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి శనివారం బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హన్మంతు యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఈదునూరి జ్యోతి, పసుపులేటి మంజులరెడ్డి, మూల రమాదేవి, ప్రమీల, ఎం.యాదగిరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, సురేష్‌రెడ్డి, రత్నాకర్, అంజమ్మ, ఉపేంద్ర, పద్మ, శోభ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ బాలు సంస్మరణ సభను జయప్రదం చేయాలి

భానుపురి : పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో 25న పద్మభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తృతీయ సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు మనం వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాలిబాలికలకు, వయోజనులకు పాటల పోటీలు ఉంటాయని, విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్లను నెరవేర్చాలి

పెన్‌పహాడ్ : అంగన్‌వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన 13వ రోజు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గుంజా వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్ల సంఘం జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాస్కరమ్మ, మంగ, లక్ష్మి, లలిత, నీలమ్మ, జానీబేగం, నాగలక్ష్మి, వసంత, విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఘటన అమరుల స్థూపాలపై హక్కు లేదు

నాగారం : ప్రతిఘటన అమరవీరుల స్థూపాలపై ఏ విప్లవ పార్టీలకు హక్కులేదని సీపీఐ(ఎంఎల్) ప్రతిఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి ముంజ కుమార్ అన్నారు. శనివారం పసునూర్‌లోని దుబ్బాక సంజీవరెడ్డి స్మారక స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. సంజీవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిఘటన పోరాట యోధుడు దుబ్బాక సంజీవరెడ్డి స్థూపాన్ని ప్రజాపంథా, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు తమదే అని చెప్పుకుంటూ రంగులు వేసి, పార్టీల పేర్లు రాసుకోవడం సరికాదన్నారు. నాడు స్థూపం ఏ పార్టీ నిర్మించిందో ఆ పార్టీకే వర్తిస్తుందని, భవిష్యత్తులో స్థూపం జోలికి రావద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి ఆవుల మల్లన్న, పోరెండ్ల మల్సూర్, కృష్ణన్న, జాగటి సూరన్న, సట్ల యాకయ్య, మామిడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మత గురువుకు ఘన సన్మానం

నాగారం : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ముస్లిం మత గురువు ఎండీ. మౌలానా అబ్దుల్ అహద్ ఈ నెల 27న హజ్‌యాత్ర (ఉమ్రా)కు వెళ్తున్న సందర్భంగా శనివారం శాంతినగర్‌కు చెందిన మహ్మదీయ మసీదు యూత్ కమిటీ సభ్యులు తుంగతుర్తిలో ఆయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహ్మదీయ మసీద్ యూత్ కమిటీ సభ్యులు ఎస్‌కె.వలీ, ఫరీద్, అక్బర్‌పాషా, హుస్సేన్, అక్బర్, హుస్సేన్, బజోలి పాల్గొన్నారు.

గాలి వెంకటయ్యకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : స్వతంత్ర్య సమరయోధుడు, మాజీ కౌన్సిలర్ గాలి వెంకటయ్య ఆశయ సాధనకు పాటుపడాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్ అన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచిన వెంకటయ్య పార్థీవ దేహాన్ని వారు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటయ్య మరణం సూర్యాపేట కార్మిక ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, యల్లావుల రాములు, ఎం.వెంకటేశ్వర్లు, కంబాల శ్రీను, సూర్యనారాయణ, కృష్ణారెడ్డి, బొమ్మగాని నాగభూషణం, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, దొరపల్లి శంకర్, కొలిశెట్టి యాదగిరిరావు, నిమ్మల ప్రభాకర్, ఖమ్మంపాటి అంతయ్య, గోపగాని రవి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

30న చెత్త నుంచి వస్తువుల తయారీ పోటీలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేట : చెత్తనుంచి ఏదో ఒక ఉపయోగకరమైన వస్తువు తయారు చేయవచ్చనే సంకల్పంతో పోటీలను నిర్వహిస్తున్నామని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కమిషనర్ రామానుజుల రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ నెల 30న చెత్త నుంచి తయారు చేసిన వస్తువుల ప్రదర్శన పోటీలు ఉంటాయని తెలిపారు. ఇందుకోసం ఈ నెల 28లోగా మున్సిపల్ కార్యాలయంలోని శానిటేషన్ విభాగం నందు లేదా 9908 487165 నంబర్‌కు కాల్‌చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. పోటీల అనంతరం అదే రోజు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిశోర్, స్వచ్ఛ బ్రాండ్ అంబాసిడర్ పెద్దిరెడ్డి గణేష్, కౌన్సిలర్ తాహేర్ పాషా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, ఆర్వో జ్ఞానేశ్వరి, మెప్మా పీడీ రమేష్‌నాయక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు సతీష్ కుమార్, ఎస్.ఎస్. ఆర్ .ప్రసాద్, మనోజు పాల్గొన్నారు.

చందుపట్లలో చిరుతపులి కలకలం



చిరుతపులి పాదాల ఆకారంలో ఉన్న అడుగు



సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్న అటవీ అధికారులు

చివ్వెంల : మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామ శివారులో చిరుతపులి కలకలం ఏర్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు బోడపట్ల యర్రయ్యకు తన వ్యవసాయ భూమిలో శనివారం చిరుతపులి అడుగు ఆకారం కనబడింది. దీంతో అతడు వెంటనే స్థానికులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలానికి వచ్చిన వారు గమనించి పోలీసులకు, అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అడుగు శాంపిల్స్‌ను సేకరించి, అది హైనా జంతువు అడుగుగా అనుమానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి మురళి, సమీప గ్రామాల సర్పంచ్‌లు భానోతు రాజ్యలక్ష్మీ నాగు నాయక్, ధరావతు హముడా, బోయిళ్ల కృష్ణ, పోలీస్ సిబ్బంది శ్రీధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

25న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా



మాట్లాడుతున్న కొత్తపల్లి శివకుమార్

దురాజ్‌పల్లి : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో ఈ నెల 25న మున్సిపల్ ఆఫీస్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలో సూర్యాపేట మున్సిపాలిటీ అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, సూరం రేణుక, నాగన్న,పరశురాం, కరుణాకర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వినాయక నవరాత్రోత్సవాలు



సూర్యాపేట 10వ వార్డులో కుంకుమార్చన పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చివ్వెంలలో అన్నదానం చేస్తున్న గ్రామస్తులు



అర్వపల్లిలో..



పెన్‌పహాడ్ : లాల్‌సింగ్ తండాలో..



పెన్‌పహాడ్ : అనంతారంలో..

తిరుమలగిరి : గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద శనివారం వినాయకుడికి 128 రకాల వంటకాలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కోటి లింగాల కాలనీలో వినాయక విగ్రహం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కౌన్సిలర్ బత్తుల శ్రీను, దుంపల కృష్ణారెడ్డి, లింగయ్య, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం..

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం తిరుమలగిరిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మండడి పద్మారెడ్డి మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌బాబు, రామచంద్రం గౌడ్, ఐతె శ్రీనివాస్ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాల వద్ద భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బోడపట్ల శ్రీను, వెంకన్న, యల్లయ్య, శ్రీధర్, సైదులు, మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని 7వ వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద శనివారం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 600 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సీహెచ్.విద్యాసాగర్, అన్నదాత పాల్వాయి లింగమల్లు–ఉమ, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, పులిచెర్ల ప్రభు, కడారి నరేష్, శ్రీకాంత్, లోకేష్, చిన్న ప్రభు, అజయ్, వేణు, సందీప్ పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రీతిప్రాయమైన మారేడు దళాలతో పాటు నైవేద్యం సమర్పించారు. ఎర్రపహాడ్ గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జి.కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల మహిళా అధ్యక్షురాలు జిలకర్ర పుష్పలత చంద్రమౌళి, కుక్కడంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు బొమ్మెర నరేష్‌లు గణేశుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర వెంకన్న, లలిత, కుంచం వెంకన్న, మంగమ్మ, రామనర్సమ్మ, భిక్షం, చామకూరి లింగయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ పులుసు వెంకటనారాయణ పూజలు నిర్వహించారు.

పెన్‌పహాడ్ : ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అనంతారంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి విగ్రహం వద్ద శనివారం కొన్నె జానయ్య–నాగేంద్రలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి మైసయ్య, గొర్ల అంజయ్య, మల్గిరెడ్డి సంజీవరెడ్డి, బైరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాగారం : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని నాగారంబంగ్లాలో ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద శనివారం భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



తిరుమలగిరిలో..



నాగారంబంగ్లాలో అన్నదానం..



తుంగతుర్తిలో పూజలు చేస్తున్న ఎంపీపీ కవిత



మద్దిరాల : కుక్కడంలో పూజలు చేస్తున్న భక్తులు

సంక్షిప్త సమాచారం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అర్వపల్లి : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని రామన్నగూడెం సర్పంచ్ రమావత్ పీరమ్మ కోరారు. శనివారం గ్రామంలో స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ జరిపి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్యసిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేందర్‌రావు, ఏఎన్ఎంలు గిరిజ, జ్యోతి, ఆశా కార్యకర్తలు శైలజ, జయమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన

నూతనకల్ : మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ చూడి లింగారెడ్డి అన్నారు. తాళ్లసింగారం గ్రామంలో శనివారం నిర్వహించిన మహిళా సాధికారత అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పురుషులతో పాటు మహిళలకు సమాన హోదా, అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం మహిళా సాధికారతపై సాంస్కృతిక కళాకారులు పాటల రూపంలో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరికంటి పరమేష్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులతరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వెంపటి ప్రాథమిక పాఠశాలలో నో బ్యాగ్‌డే

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నో బ్యాగ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బాల సభను ఏర్పాటు చేశారు. బ్లూ కలర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. రైమ్స్, చిత్రాల ద్వారా విద్యార్థులతో అభినయం చేయించారు. విద్యార్థులకు క్విజ్, పాటలు, ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎల్లయ్య, జ్యోతి, రవీందర్, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, రమాదేవి, మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్స్‌తో కూడిన బదిలీలు చేపట్టాలి

పెన్‌పహాడ్ : ఉపాధ్యాయులకు ప్రమోషన్స్‌తో కూడిన బదిలీలు చేపట్టాలని పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సంధ్యాల వినోద్, నల్లా శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పదోన్నతులు ఇవ్వకుండా బదిలీలు మాత్రమే చేపడితే సీనియర్ ఉపాధ్యాయులకు నష్టం వాటిల్లుతుందన్నారు.

బాధితుడికి పరామర్శ

నాగారం : పస్తాల గ్రామానికి చెందిన ఆకుల అఖిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ప్రాగ్మా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ శనివారం బాధితుడిని పరామర్శించారు. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బుక్క శ్రీనివాస్, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

నాగారం : పసునూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 2007–2008 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం 15 మంది విద్యార్థులకు రూ.8000 విలువ గల క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు మాట్లాడారు. పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మొగలగాని అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పుస్తకాలు అందజేత

ఆత్మకూర్ (ఎస్) : కోటపహాడ్ ప్రాథమిక పాఠశాలలో అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం 200 గ్రంథాలయ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.కృష్ణయ్య మాట్లాడారు. పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటేశ్వర్లు, సీహెచ్.రమేష్, ఎన్.పుల్లయ్య, పీఈటీ లింగయ్య, రమాకాంత్, ఎం.రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని కోడూరు యూపీఎస్ ఎస్ఎంసీ చైర్మన్ తండు దశరథ, ప్రధానోపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన ఎస్ఎంసీ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడంతో పాటు త్వరలో అల్పాహారం కార్యక్రమం కూడా ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సాయిలు, రాము, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పథకాల్లో రాజకీయ జోక్యం చేస్తే ఆందోళనలు



మాట్లాడుతున్న అఖిలపక్షాల నాయకులు

అర్వపల్లి : ప్రభుత్వ పథకాల్లో బీఆర్ఎస్ పార్టీ రాజకీయ జోక్యం చేసుకోవడాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు అఖిల పక్ష నాయకులు తెలిపారు. అర్వపల్లిలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టే దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి తదితర సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే కేటాయించడం అన్యాయమన్నారు. అనర్హులకు ఈ పథకాలు కేటాయించడంపై ప్రశ్నిస్తే అఖిల పక్షాలను అక్రమంగా అరెస్ట్ చేయించి కేసులు మోపడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఆలిండియా యూత్ కాంగ్రెస్ జాతీయ నాయకురాలు మమతానాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, వజ్జె శ్రీనివాస్, శిగ నసీర్‌గౌడ్, కూర శంకర్, దాసరి సోమయ్య, బింగి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇవ్వాలి

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహ లక్ష్మి, డబుల్ బెడ్ రూం పథకాలను అర్హులందరికీ ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యాదగిరిరావు అన్నారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు ఇస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని విమర్శించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను గుర్తించి సంక్షేమ పథకాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి టి.ఉప్పలయ్య, కడారి లింగయ్య, లక్ష్మి, యాకయ్య, నర్సింహ, సోమయ్య, సత్తయ్య, రాములు, శ్రీనివాస్, ప్రకాష్ పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు అందించాలి

నూతనకల్ : గ్రామంలో అర్హులైన వారికే దళితబంధు, గృహలక్ష్మి పథకాలను అందించాలని ఎంపీడీఓ ఇందిరకు గ్రామస్తులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎర్రపహాడ్ గ్రామానికి మంజూరైన దళితబంధు, గృహలక్ష్మి పథకాలను ఆర్థికంగా బలపడిన వారికే ఇచ్చారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగల మల్లయ్య, సంతోష్, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు



నూతనకల్‌లో ఎంపీడీఓ ఇందిరకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

అర్వపల్లి : వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు జాజిరెడ్డిగూడెంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, కొప్పుల సోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, బి.వెంకన్న, పెద్ది శ్రీను, కుంభం నాగరాజు, యాదయ్య, లొడంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని నిర్మూలించాలి

తుంగతుర్తి : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. శరీరంపై రాగి రంగు, ఎరుపు రంగు, స్పర్శ లేని మచ్చలు ఉన్న వారిని గుర్తించి ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో డీపీఎంఓలు థామస్, ఎస్.సురేష్‌కుమార్, హెచ్ఈఓ సముద్రాల సూరి, వైద్య సిబ్బంది భారతి, యాదగిరి, సోమయ్య, చారి, ప్రసాద్, చొక్కయ్య పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ఏపూరు బాముల గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ ఏరిజర్ల సైదులు ఇటీవల మరణించారు. దీంతో బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు తోట శ్రవణ్ కుమార్, షేక్ నబీ, పట్టణ అధ్యక్షుడు షేక్ మహమూద్ అలీ, బరిశెట్టి సోమయ్య, బరిశెట్టి శ్రీనివాస్, మాదంశెట్టి సత్యనారాయణ, గంజి రవి, జానయ్య, విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.